షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 8 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి బదిలీ!

### 'సుప్రీం' కొలీజియం సిఫారసు

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే బదిలీకానున్నారు. ఆయనను బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం మంగళవారం కేంద్ర న్యాయశాఖకు సిఫారసు చేసింది. పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కే వినోద్ చంద్రన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి కల్పించాలని కోరింది. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ్‌ను ఢిల్లీ హైకోర్టుకు, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధేను బాంబే హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫారసు చేసింది.

**2023 జులైలో పదోన్నతిపై వచ్చిన జస్టిస్ అలోక్ అరాధే..**

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అలోక్ అరాధే గతేడాది జులైలో నియామకమయ్యారు. సీజేగా ఉన్న జస్టిస్ ఉజ్జల్ భుయాన్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జస్టిస్ అలోక్ అరాధేను నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫారసులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై తెలంగాణ హైకోర్టు సీజేగా బాధ్యతలు స్వీకరించారు. 1964 ఏప్రిల్ 13న రాయ్‌పూర్‌లో జన్మించిన జస్టిస్ అలోక్ 1988లో న్యాయవాద వృత్తిలోకి వచ్చారు. 2009 డిసెంబరు 29న మధ్యప్రదేశ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా - మిగతా3లో

# ఆత్మీయ భరోసా

# సర్వే షురూ




- తాజాగా ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకాన్ని ప్రకటించింది
- దీన్ని అమలు చేయడానికి వేగంగా చర్యలు చేపడుతోంది.
- యాసంగి సీజన్ పంటల సాగు నమోదు ప్రక్రియ ప్రారంభమైంది
- మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు
- అందులో 500 ఎకరాల్లో సాగు చేసిన పంటలు నమోదు చేస్తారు

హైదరాబాద్

రైతులు, రైతు కూలీల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోంది. తాజాగా ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకాన్ని ప్రకటించింది. దీన్ని అమలు చేయడానికి వేగంగా చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా పంట పొలాల్లో ఉపగ్రహ సర్వే చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు వీలైనంత ఎక్కువ సాయం చేసేందుకు అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో కీలక పథకాలు ప్రకటించి అమలు చేసే దిశగా చర్యలు చేపడుతోంది. తాజాగా.. యాసంగి సీజన్ పంటల సాగు నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. అందులో 500 ఎకరాల్లో సాగు చేసిన పంటలు నమోదు చేస్తారు. ఈ ప్రక్రియ అతి వేగంగా జరగలాని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీన్ని ఈ నెల 6న ప్రారంభించి.. - మిగతా3లో





## మోగిన నగారా

- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన ఈసీ
- ఈవీఎంల గురించి సమాధానం ఇచ్చిన తర్వాత కూడా కొందరు ఈవీఎంల అవకతవకలపై మాట్లాడుతున్నారు
- ఈవీఎంలలో వైరస్, బగ్ కానీ, చెల్లని ఓట్లు కానీ ఉండవు
- రిగ్గింగ్‌కు అవకాశం లేదు
- ఇండియాలో 99 కోట్ల రిజిస్టర్డ్ ఓటర్లు ఉన్నారు
- ఓటింగ్, మహిళా పార్టిసిపేషన్‌లో ఎన్నికల సంఘం కొత్త రికార్డులు సృష్టించింది
- త్వరలో 100 కోట్ల రిజిస్టర్డ్ ఓటర్లతో సరికొత్త రికార్డు నమోదు కానుంది

# గులాబీ కమలంగా మారుతుందా?

- బీజేపీ ఇప్పుడు పార్టీ సంస్థాగత మార్పులపై దృష్టి పెట్టింది.
- భవిష్యత్తు కార్యక్రమాలకు ప్రణాళికలను రూపొందించడంపై ఫోకస్
- గత ఎన్నికల లక్ష్యాలను, గెలుపోటములపై సంస్థాగతంగా అంతర్మథనం చేసుకునే పనిలో పడింది ఆ పార్టీ..
- అంతేకాదు భవిష్యత్తులో బలోపేతం అయ్యే మార్గాలను అన్వేషించడంపై కూడా ఫోకస్ పెడుతోందంట




హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటిన బీజేపీ ఇప్పుడు పార్టీ సంస్థాగత మార్పులపై దృష్టి పెట్టింది. భవిష్యత్తు కార్యక్రమాలకు ప్రణాళికలను రూపొందించడంపై ఫోకస్ చేస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో మిషన్ 90 అంటూ.. తొంబై స్థానాలు సాధించడమే లక్ష్యంగా, బీసీ ముఖ్యమంత్రి నినాదంతో ముందుకు వెళ్లిన కాషాయ పార్టీ కేవలం ఎనిమిది స్థానాలకే పరిమితం అయ్యింది. సేమ్ సీన్ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా రిపీట్ అయ్యింది. వికసిత్ భారత్ లక్ష్యంగా, ఫిర్ ఎక్ బర్ మోడీ నినాదంతో, తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాల్లో డబుల్ డిజిట్ స్థానాలు సాధించే దిశగా ఎన్నికల బరిలో దిగిన బీజేపీ ఎనిమిది స్థానాలకు పరిమితం అయ్యింది. అదటుంచితే ప్రస్తుతం గత ఎన్నికల లక్ష్యాలను, గెలుపోటములపై సంస్థాగతంగా అంతర్మథనం చేసుకునే పనిలో పడింది ఆ పార్టీ.. అంతేకాదు భవిష్యత్తులో బలోపేతం అయ్యే - మిగతా3లో




## ఫాస్టాగ్ తప్పనిసరి..!

- అక్కడ ఏప్రిల్ 1 నుంచి అన్ని వాహనాలకు ఫాస్టాగ్ తప్పనిసరి..!
- వాహనానికి ఫాస్టాగ్ అంటించి ఉంటే టోల్ ప్లాజాల దగ్గర ఆగాల్సిన అవసరం ఉండదు.
- అందరూ ఫాస్టాగ్‌లను తీసుకోకపోవడంతో పూర్తిగా రద్దీ తగ్గడం లేదు.
- అన్ని వాహనాల యజమానులు ఫాస్టాగ్‌లను తీసుకోవడం తప్పనిసరి చేసింది.



## సీఎం నివాసం నుంచి నన్ను మళ్లీ గెంటేశారు

- అతిషి సంచలన వ్యాఖ్యలు
- అవసరమైతే ఢిల్లీ ప్రజల ఇళ్లకు వెళ్లి అక్కడ ఉండటానికి కూడా తాను సిద్ధమే
- బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం నన్ను సీఎం నివాసం నుంచి సోమవారం రాత్రి గెంటేసింది
- ఇలా జరగడం గత మూడు నెలల్లో ఇది రెండోసారి
- ఇళ్లు లాక్కోవడం, మాపై బురదచల్లడం, కుటుంబ సభ్యులపై నిందలు వేయడం వంటి పనులతో మమ్మల్ని పనిచేయకుండా చూడాలనేది బీజేపీ ఆలోచనగా ఉంది.



# నేనే తప్పు చేయలేదు... ఎలాంటి విచారణకైనా సిద్ధమే

- భారత న్యాయవ్యవస్థపై విశ్వాసం ఉందన్న కేటీఆర్
- కక్ష సాధింపు చర్య అని తెలిసినా ఏసీబీ ఎదుట హాజరయ్యానన్న కేటీఆర్
- హైకోర్టు అనుమతిస్తే న్యాయవాదులతో కలిసి విచారణకు హాజరవుతానన్న కేటీఆర్

హైదరాబాద్

ఫార్ములా ఈ-కార్ రేసులో తాను తప్పు చేయలేదని, ఎలాంటి విచారణకైనా తాను సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని... భారత న్యాయస్థానాలపై తనకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఈరోజు హైదరాబాద్‌లోని నందినగర్‌లో గల తన నివాసంలో ఆయన మాట్లాడుతూ... తనపై పెట్టిన కేసు కక్ష సాధింపు చర్య అని తెలిసినా ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యానన్నారు. తనపై పెట్టింది అక్రమ కేసు - మిగతా3లో

# మోగిన నగారా

**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు-2025 షెడ్యూల్‌ను భారత ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు ప్రకటించింది. 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న ఒకే విడతలో ఎన్నికలను నిర్వహించనున్నట్టు తెలిపింది. ఫలితాలు ఫిబ్రవరి 8న వెలువడుతాయని పేర్కొంది. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ ప్లీనరీ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఆ వివరాలను వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుంది. జనవరి 17వ తేదీతో నామినేషన్ల గడువు ముగుస్తుంది. 18న నామినేషన్ల పరిశీలన ఉంటుంది, 20వ తేదీతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. ఫిబ్రవరి 5వ తేదీ బుధవారం పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

ఢిల్లీలో 1.55 కోట్ల ఓటర్లు ఉన్నారని, వీరిలో 83.49 లక్షల పురుష ఓటర్లు, 71.74 లక్షల మహిళా ఓటర్లు ఉన్నారని, ఐదోసారి ఓటింగ్‌లో పాల్గొంటున్న వారు 2.08 లక్షల మంది ఉన్నారని చెప్పారు. 25.89 లక్షల మంది యువ ఓటర్లు (20-29) ఉన్నట్టు తెలిపారు. ఢిల్లీలో13,033 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

**ఎన్నికల్లో అవకతవకలకు తావులేదు**

నిర్దిష్ట గ్రూపులను టార్గెట్ చేసుకుని ఓటర్ల జాబితాలో వారి పేర్లు తొలగించడం, కొందరి పేర్లు చేర్చడం జరిగిందని కొందరు (రాజకీయ పార్టీలు) చేస్తున్న దుష్ప్రచారాన్ని రాజీవ్ కుమార్ తోసిపుచ్చారు. ఈవీఎంల గురించి సమాధానం ఇచ్చిన తర్వాత కూడా కొందరు ఈవీఎంల అవకతవకలపై మాట్లాడుతున్నారని అన్నారు. ఈవీఎంలలో వైరస్, బగ్ కానీ, చెల్లని ఓట్లు కానీ ఉండవని, రిగ్గింగ్‌కు అవకాశం లేదని స్పష్టం చేశారు. ఇండియాలో 99 కోట్ల రిజిస్టర్డ్ ఓటర్లు ఉన్నారని, ఓటింగ్, మహిళా పార్టిసిపేషన్‌లో ఎన్నికల సంఘం కొత్త రికార్డులు సృష్టించిందని, త్వరలో 100 కోట్ల రిజిస్టర్డ్ ఓటర్లతో సరికొత్త రికార్డు నమోదు కానుందని చెప్పారు. మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటడం దేశంలో మహిళా సాధికారతను బలంగా చాటుతోందన్నారు.




కాగా, ఢిల్లీ ప్రస్తుత అసెంబ్లీ కాలపరమితి ఫిబ్రవరి 23వ తేదీతో ముగియనుంది. 2020 అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను అప్పట్లో జనవరి 6న ప్రకటించగా, ఫిబ్రవరి 8న పోలింగ్ జరిగింది. ఫిబ్రవరి 11న ఫలితాలు ప్రకటించారు. ఆ ఎన్నికల్లో 70 అసెంబ్లీ స్థానాల్లో ఆప్ 62 స్థానాలు గెలుచుకుని విజయభేరి మోగించింది. బీజేపీ 8 సీట్లు దక్కించుకుంది. 2013, 2015, 2020లో జరిగిన ఎన్నికల్లో ఆప్ విజయం సాధించి వరుసగా నాలుగో సారి ఢిల్లీలో పాగా వేసేందుకు పావులు కదుపుతోంది. ఒక్కసారి ఛాన్స్ ఇవ్వడంటూ అభివృద్ధి మంత్రంతో ఈసారి ఎన్నికల్లో బీజేపీ ప్రజల ముందుకు వెళ్తోంది. కాంగ్రెస్ పార్టీ సైతం బీజేపీ, ఆప్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్నందున కాంగ్రెస్ ఒక్కటే ప్రత్యామ్నాయమని, ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేస్తోంది.

ఈవీఎం అవకతవకలు, రిగ్గింగ్‌కు తావులేదు: ఈసీ

నిర్దిష్ట గ్రూపులను టార్గెట్ చేసుకుని ఓటర్ల జాబితాలో వారి పేర్లు తొలగించడం, కొందరి పేర్లు చేర్చడం జరిగిందని కొందరు (రాజకీయ పార్టీలు) చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తోసిపుచ్చారు. ఈవీఎంల గురించి సమాధానం ఇచ్చిన తర్వాత కూడా కొందరు ఈవీఎంల అవకతవకలపై మాట్లాడుతున్నారని అన్నారు. ఈవీఎంలలో వైరస్, బగ్ కానీ, చెల్లని ఓట్లు కానీ ఉండవని, రిగ్గింగ్‌కు అవకాశం లేదని స్పష్టం చేశారు. ఇండియాలో 99 కోట్ల రిజిస్టర్డ్ ఓటర్లు ఉన్నారని, ఓటింగ్, మహిళా పార్టిసిపేషన్‌లో ఎన్నికల సంఘం కొత్త రికార్డులు సృష్టించిందని, త్వరలో 100 కోట్ల రిజిస్టర్డ్ ఓటర్లతో సరికొత్త రికార్డు నమోదు కానుందని చెప్పారు. మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటడం దేశంలో మహిళా సాధికారతను బలంగా చాటుతోందన్నారు

ఎన్నికల జాబితాలో అవకతవకలపై ఇప్పటికీ కథనాలు వస్తున్నాయని, ఈ విషయంలో 70 స్టెప్స్ ఉంటాయని, ఎన్నికల జాబితా, ఎన్నికల ప్రక్రియ, ఈవీఎంలు, పోలింగ్ స్టేషన్లు, ఫార్స్ 17 (సీ), కౌంటింగ్ స్టేషన్లు ఉంటాయన్నారు. పార్టీలు, అభ్యర్థులు అక్కడ తమతో ఉంటారని చెప్పారు. "ఎన్నికల జాబితాలు రూపొందించేటప్పుడు రెగ్యులర్ సమావేశాలు ఉంటాయి. ఫామ్-6 లేకుండా సాధ్యం కాదు. ప్రతి దశలోనూ బీఎల్‌ఏను నియమించుకునే హక్కు ఉంటుంది. అభ్యంతరాలు తలెత్తితే ప్రతి పార్టీతో షేర్ చేసుకుని దానిని వెబ్‌సైట్‌లో ఉంచుతాం. ఫామ్7 సమర్పించేంత వరకూ పేర్లు తెలగించడం సాధ్యేం కాదు" అని రాజీవ్ కుమార్ తెలిపారు.

ఎన్నికల షెడ్యూల్ ఇదే..

రాజీవ్ కుమార్ ప్రకటించిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుంది. జనవరి 17వ తేదీతో నామినేషన్ల గడువు ముగుస్తుంది. 18న నామినేషన్ల పరిశీలన ఉంటుంది, 20వ తేదీతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. ఫిబ్రవరి 5వ తేదీ బుధవారం పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. ఢిల్లీలో 1.55 కోట్ల ఓటర్లు ఉన్నారని, వీరిలో 83.49 లక్షల పురుష ఓటర్లు, 71.74 లక్షల మహిళా ఓటర్లు ఉన్నారని, ఐదోసారి ఓటింగ్‌లో పాల్గొంటున్న వారు 2.08 లక్షల మంది ఉన్నారని రాజీవ్ కుమార్ చెప్పారు. 25.89 లక్షల మంది యువ ఓటర్లు (20-29) ఉన్నట్టు తెలిపారు. ఢిల్లీలో13,033 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# టీడీఆర్ లెక్క 150 కోట్లపైనే



**తిరుపతి :** తిరుపతి నగర పాలక సంస్థకు ఏకంగా 150కోట్లు రూపాయలు నష్టం చేకూర్చారని విజిలెన్స్ నివేదికలో తేల్చింది. మాస్టర్ ప్లాన్ రహదారుల కోసం సేకరించిన అస్తులను కమర్షియల్ గా మార్చి వాటి విలువ పెంచి అయిన వారికి ఇష్టానుసారం టీడీఅర్ బాండ్స్ ఇచ్చారని దీంతో నగర పాలక సంస్థ నష్ట పోయిందని నివేదిక తేల్చి చెప్పింది. మాస్టర్ ప్లాన్ రహదారుల పేరుతో భూమన గ్యాంగ్ చేసిన దందా బయటపడిందని అంటున్నారు. ఈ స్కాంలో భూమనతో పాటు పలువురు వైసీపీ నేతలు, ప్రభుత్వం యంత్రాంగం మెడకు ఈ ఉచ్చు బిగుసుకోవడం ఖాయమంట.వైసీపీ పాలకులు అయిన వారికి ఇష్టానుసారం ప్రభుత్వ ధనాన్ని దోచి పెట్టారు. వివిధ పథకాల పేరుతో తమ వారికి అయాచిత లబ్ధి చేకూర్చారు. దీంతో పాటు తాము లబ్ధిపొందారు..ఈ విధంగా జరిగింది తిరుపతిలో మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణం.. మొత్తం మాస్టర్ ప్లాన్ రహదారుల్లో ఏకంగా 104 రహదారుల నిర్మాణం చేయాలని ప్రతిపాదనలు చేశారు. 2003 సంవత్సరం చివర్లో హడావుడిగా నిర్మాణం పనులు నెత్తికెత్తుకున్నారు.. ఇందులో బాగంగా 23 రహదారుల నిర్మాణం పూర్తి చేసారు.అయితే వాటి కోసం 1,389 అస్తులను సేకరించారు. వారికి పరిహారం ఇవ్వడానికి నిధులు లేక పోవడంతో టీడీఅర్ బాండ్ల ఇవ్వడం మొదలు పెట్టారు. అక్కడే అసలు మతలబు జరిగింది. . ఆ రహదారులు వేస్తుంది తమ అస్తుల విలువ పెంచుకోవడానికే అని అప్పట్లో విమర్శలు వచ్చాయి.. దానికి తగ్గట్లు గానే వైసీపీ హయాంలో రహదారులు వేసిన ప్రాంతాలలో ఆ పార్టీ కీలక నేతలు అయిన సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డితో పాటు స్థానిక నేతలు, కార్పొరేటర్ల , చివరికి గల్లీ నేతల అస్తులు కూడా ఉన్నాయి. కొత్త రహదారులు వేయడం పుణ్యమాని వాటి ధరలు పెరిగి పోయాయి.ఇక అదే సమయంలో సదరు నాయకులు తమ అస్మదీయులకు న్యాయం చేయాలని భావించారు. అందులో భాగంగా రెసిడెన్షియల్ ఏరియాలను సైతం కమర్షియల్‌గా మార్చి వేశారు.. అందుకు గాను తమ వారితో అప్పటి కప్పుడు రహదారి వేస్తున్న ప్రాంతాలలో కమర్షియల్ షెడ్స్ వేయించడం లాంటి కార్యకలాపాలు చేయించారు. చిన్న పాటి హోటల్స్ పెట్టించారు. వాటిని చూపిస్తూ అ ఏరియా మొత్తం కమర్షియల్ లెక్కలతో రికార్డులు తయారు చేయించారు. ఆ విధంగా వారు చేయడంతో పెద్ద ఎత్తున నగర పాలక సంస్థ కు ఖజానాకు నష్టం వాటిల్లింది. దానికి తోడు రిజిస్ట్రార్ కార్యాలయంలో అధికారులతో మార్కెట్ వాల్యు పెంచి అంచనాలు వేయించారు.మాస్టర్ ప్లాన్ రహదారుల కోసం మొత్తం 1,389 అస్తులను సేకరించగా అందులో టీడీఅర్ బాండ్ల జారీకి అర్హమైనవని 1,149గా తేల్చారు. ఎన్నికల లోపే హడావుడిగా 442 బాండ్ల ను జారీ చేశారు. ఇంకా 707 ఆస్తులకు సంబంధించి బాండ్ల ను జారీ చేయాల్సి ఉంది. అప్పట్లోనే వీటి పైన టీడీపీ పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించడంతో వాటిపై అప్పటి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి అయిన లక్ష్మి విచారణకు అదేశించారు. దాంతో మిగతా స్థలాలకు టీడీఆర్ బాండ్లు జారీ చేయలేక పోయారు. జారీ చేసిన టీడీఆర్ బాండ్ల విలువ 850 కోట్లు కాగా అందులో అనవసరంగా 150 కోట్లు పెంచారని .. వాస్తవ విలువ 700 కోట్లుగా విజిలెన్స్ తేల్చి చెప్పింది.మొత్తం వ్యవహారంలో కీలక పాత్ర పోషించింది మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డేనంట.. భూమనతో పాటు ఆయన కూమారుడు మాజీ డిప్యూటీ మేయర్, గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన భూమన అభినయ్‌రెడ్డితో పాటు అప్పట్లో పనిచేసిన నగర పాలక సంస్థ కమిషనర్ హారిత, టౌన్ ప్లానింగ్ , నగర పాలక సంస్థ రెవెన్యూ అధికారులు దందా మొత్తం నడిపించారని అంటున్నారు. భూమన కరుణాకరరెడ్డి పర్సనల్‌గా తీసుకుని నడిపించిన ఈ తతంగంలో ఎవరి వాటాలు వారికి ముట్టాయంటున్నారు. మొత్తం వ్యవహారంపై విజిలెన్స్ విచారణ జరుగుతుండటంతో మరింత మంది పాత్ర బయటపడే అవకాశముందంట. దీనికి సంబంధించి తమ కంటే రిజిష్టేషన్ శాఖ సిబ్బంది ప్రధానంగా ఇరుక్కు పోతారని? తమకేమి నష్టం లేదని తిరుపతి టౌన్ ప్లానింగ్ అధికారులు అంతర్గత సంభాషణల్లో అంటున్నారంట.. మొత్తం మీద మున్సిపల్ శాఖ సైతం దీనిపై అనంతపురం అర్జేడీ విశ్వనాథ్ అధ్వర్యంలో ఎంక్వయిరీ చేయించింది. ఆ నివేదిక కూడా బయట పడితే ఈ కుంభకోణంలో తిమింగలాలతో పాటు చిన్నా చితకా చేపల భాగోతం కూడా బయటపడుతుందంటున్నారు.

## మరికొద్ది రోజుల్లో బడ్జెట్ .. ఎలా ఉండబోతోంది?

**న్యూఢిల్లీ :** మరికొద్ది రోజుల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025- 26 ఆర్థిక బడ్జెట్‌ను ప్రజల ముందుకు తీసుకురానున్నారు. అలాంటి వేళ.. ఈ బడ్జెట్‌లో కొత్త పన్ను విధానం ఎలా ఉండబోతుంది. భవిష్యత్తులో పన్నులను సులభతరం చేస్తారా? ఉద్యోగస్తులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూర్చేలా మంత్రి నిర్మలమ్మ ఏమైనా మార్పులు చేర్పులకు శ్రీకారం చుట్టే అవకాశాలున్నాయా? అనే సందేహాలు సర్వత్ర వ్యక్తమవుతోన్నాయి. అయితే రానున్న బడ్జెట్‌లో కొత్త పన్ను విధానాన్ని ఎంచుకోనేందుకు పన్ను చెల్లింపుదారులను ప్రోత్సహించేందుకు అవకాశం ఉందని సమాచారం. అందులోభాగంగా పన్నుల వ్యవస్థను సరళీకృతం చేయడంపై ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అందుకోసం ఈ బడ్జెట్‌లో ఆకర్షణీయమైన మార్పులు చేయాలని ఆర్థిక మంత్రి నిర్మలమ్మ ఆలోచనతో ఉన్నట్లు ఓ చర్చ అయితే సాగుతోంది. 2020 నాటి బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కొత్త పన్ను విధానం ద్వారా పన్ను రేట్లను తగ్గించారు. అందులో చాలా మినహాయింపులు ఇచ్చారు. తద్వారా పన్నుల ప్రక్రియను సులభతరం చేశారు. సంప్రదాయ పన్ను ప్రయోజనాలను వదులు కోవడానికి సిద్ధంగా ఉన్న వారికి స్వల్ప పన్ను రేట్లు ఇస్తామని వాగ్దానం చేశారు. దీంతో ప్రత్యామ్నాయంగా ఆరు శ్లాబ్‌లతో కూడిన పన్ను విధానాన్ని తీసుకు వచ్చారు. ఉదాహరణకు.. ఏడాదికి రూ.15 లక్షలు సంపాదించే వ్యక్తి ప్రస్తుతం రూ.1.95 లక్షల పన్నులు చెల్లిస్తున్నారు. అదే పాత విధానంలో రూ.2.73 లక్షలగా ఉండేది. ఇక పన్ను చెల్లింపుదారులు.. పాత, కొత్త పన్నుల చెల్లించే విధానాల్లో దేనినైనా ఎంచుకోవచ్చునే విధానాన్ని తీసుకు వస్తున్నట్లు తెలుస్తోంది. అయితే 2021, 2022 బడ్జెట్‌లో కొత్త పన్ను విధానం అమలు చేయలేదు. కానీ 2023 బడ్జెట్‌లో గణనీయమైన మార్పులను తీసుకు వచ్చారు. కొత్త పన్ను విధానం అంటే.. ఐటీఆర్ ఇ -ఫైలింగ్ పోర్టల్‌లో డిఫాల్ట్ ఎంపికగా మారింది. ఇక పన్ను చెల్లింపుదారులు ఇప్పటికీ పాత పన్ను విధానాన్ని ఎంచుకోవచ్చు. అలాగే వారు తమ రిటర్న్‌లను దాఖలు చేసే ముందు తప్పని సరిగా.. తమ ఎంపికను స్పష్టం చేయాల్సి ఉంది. అలాగే కీలక మార్పులు సైతం చేశాయి. వార్షిక వేతనం రూ. 7 లక్షలు సంపాదన వరకు పన్నును మినహాయించారు. అలాగే ఆరు ట్యాక్స్ స్లాబ్‌లను ఐదుకు కుదించారు. ప్రాథమిక మినహాయింపు పరిమితి రూ. 2.5 లక్షల నుంచి రూ. 3 లక్షలకు పెంచారు. జీతం పొందే వ్యక్తులకు రూ. 50 వేల సాండర్డ్ డిడక్షన్‌ను ప్రవేశపెట్టారు. ఇక 2024 బడ్జెట్‌లో మాత్రం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మరి ముఖ్యంగా జీతం తీసుకునే ఉద్యోగులు, పెన్షనర్లకు లబ్ధి చేకూర్చారు. దీంతో స్టాండర్డ్ డిడక్షన్ రూ. 75,000కి పెంచబడింది. అలాగే ప్రైవేట్ రంగంలో పని చేసే ఉద్యోగులు.. నేషనల్ పెన్షన్ సిస్టమ్‌లో పెట్టుబడుల కోసం వారి ప్రాథమిక జీతంలో 14% వరకు తగ్గింపునకు అర్హులుగా నిర్ణయించారు. మరికొద్ది రోజుల్లో ప్రజల ముందుకు రానున్న ఈ బడ్జెట్‌లో.. మధ్య తరగతి ప్రజలు, పన్ను చెల్లింపుదారుల ఆర్థిక స్థితిగతలను పట్టించుకోని వారికి అనుగుణంగా ఈ పన్ను విధానంలో మార్పులు ఉంటాయనే భావన వ్యక్తమవుతోంది.

## పార్టీకి, పదవికి ట్రూడో రాజీనామా

**న్యూఢిల్లీ :** కొద్ది గంటల ఊహాగానాల తర్వాత కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో లిబరల్ పార్టీ నాయకత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన పదవికి, లిబరల్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయనున్నట్లు సంచలన ప్రకటన చేశారు. కొత్త నాయకుడిని ఎన్నుకునే వరకూ ఆయన ప్రధానిగా కొనసాగనున్నారు. ఈ క్రమంలో ఆ దేశ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కొత్త నాయకత్వాన్ని ఎన్నుకున్న తర్వాత బాధ్యతల నుంచి వైదొలుగుతానని ట్రూడో చెప్పారు. ఆయన రాజీనామాతో దాదాపు 10 ఏళ్ల అధికారానికి ముగింపు పలికినట్లవుతుంది. కాగా.. దేశవ్యాప్తంగా ట్రూడోపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిపోవడంతో.. లిబరల్ పార్టీ ఎన్నికల్లో గెలిచే అవకాశాలు గణనీయంగా తగ్గిపోయాయి. ఈ క్రమంలో సొంత పార్టీ నేతల నుంచి కొంతకాలంగా డిమాండ్లు వచ్చిన నేపథ్యంలో ఆయన ఈ మేరకు ప్రకటించారు.

## ఫాస్టాగ్ తప్పనిసరి..!




దేశంలోని టోల్ ప్లాజాలలో టోల్ ట్యాక్స్ చెల్లించడానికి ఫాస్టాగ్ లను వినియోగిస్తున్నారు. వాహనానికి ఫాస్టాగ్ అంటించి ఉంటే టోల్ ప్లాజాల దగ్గర ఆగాల్సిన అవసరం ఉండదు. వాహనానికి అంటించి ఉన్న ఫాస్టాగ్ స్టిక్కర్ అటోమేటిక్‌గా స్కాన్ అవుతుంది. వాహనదారుడి బ్యాంకు ఖాతా నుంచి టోల్ రుసుము నేరుగా డిడక్ట్ అయ్యి టోల్ ప్లాజా ఖాతాలో చేరుతుంది. ఫాస్టాగ్‌ల ద్వారా కాకుండా నగదు రూపంలో టోల్ ఫీజు చెల్లించాలంటే ఒక్కో వాహనదారుడికి కనీసం ఒక నిమిషం సమయం పడుతుంది. దాంతో వాహనాదారులు బారులు తీరి చాలాసేపు వేచిచూడాల్సి వస్తుంది. అందుకే ఫాస్టాగ్‌లను అందుబాటులోకి తీసుకొచ్చారు. అప్పటి నుంచి టోల్ ప్లాజాల దగ్గర రద్దీ కొంతమేరకు తగ్గింది. అయితే అందరూ ఫాస్టాగ్‌లను తీసుకోకపోవడంతో పూర్తిగా రద్దీ తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. టోల్ ప్లాజాల దగ్గర నగదు చెల్లింపుల కోసం వాహనాల క్యూలైన్‌లు లేకుండా చేయడం కోసం.. పూర్తిస్థాయిలో ఫాస్టాగ్‌లను అమల్లోకి తీసుకురావాలని నిర్ణయించింది. అంటే అన్ని వాహనాల యజమానులు ఫాస్టాగ్‌లను తీసుకోవడం తప్పనిసరి చేసింది. దాంతో టోల్ ప్లాజాల దగ్గర నగదు చెల్లింపులకు ఫుల్‌స్టాప్ పెట్టబోతోంది. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఈ నూతన నిబంధనను అమల్లోకి తేనున్నట్లు ప్రకటించింది.

## సీఎం నివాసం నుంచి నన్ను మళ్లీ గెంటేశారు..



**న్యూఢిల్లీ:** సీఎం అధికార నివాసం నుంచి బీజేపీ తనను మరోసారి గెంటేసిందని ఆప్ సీనియర్ నేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి సంచలన వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే ఢిల్లీ ప్రజల ఇళ్లకు వెళ్లి అక్కడ ఉండటానికి కూడా తాను సిద్ధమేనని అన్నారు. "ఈ రోజు అసెంబ్లీ ఎన్నికల తేదీలను ప్రకటించారు. బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం నన్ను సీఎం నివాసం నుంచి సోమవారం రాత్రి గెంటేసింది. ఇలా జరగడం గత మూడు నెలల్లో ఇది రెండోసారి. ఇళ్లు లాక్కోవడం, మాపై బురదచల్లడం, కుటుంబ సభ్యులపై నిందలు వేయడం వంటి పనులతో మమ్మల్ని పనిచేయకుండా చూడాలనేది బీజేపీ ఆలోచనగా ఉంది. వాళ్లు మా ఇళ్లు లాక్కుని, మా పనులను అడ్డుకోవచ్చు కానీ ఢిల్లీ ప్రజల కోసం పనిచేయాలనే మా తపనను అడ్డుకోలేరు. అవసరమైతే ఢిల్లీవాసుల ఇళ్లకు వెళ్లి వాళ్లతోనే ఉండి ప్రజల కోసం పని చేస్తాను" అని అతిషి తెలిపారు. మూడు నెలల క్రితం కూడా ఇలాగే చేశారని, తన వస్తువులన్నింటినీ రోడ్డుపైకి విసిరేశారని అతిషి ఆక్షేపణ తెలిపారు. బీజేపీ ఒకటి గుర్తుంచుకోవాలని, ఇవాళ మరోసారి సీఎం నివాసం నుంచి గెంటేసినా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకొంటామని చెప్పారు. ఢిల్లీలోని ప్రతి మహిళలకు ప్రతినెలా రూ.2,100 ఆర్థిక సాయం, పూజారులు, గ్రంథులకు రూ.18,000 గౌరవ వేతనం, వయోవృద్ధులకు సంజీవని యోజన కింద ఉచిత వైద్యం అందించేదుకు తాము వాగ్దానం చేశామని, దానికి కట్టుబడి ఉంటామని తెలిపారు.

## అది కాంప్రమైజ్డ్ కమిషన్ ఆఫ్ ఇండియా..
## ఈసీపై ఆదిత్య థాకరే కామెంట్స్




కేంద్ర ఎన్నికల సంఘంపై ఉద్ధవ్ థాకరే శివసేన పార్టీ నాయకుడు, మహారాష్ట్ర మాజీ మంత్రి ఆదిత్య థాకరే తీవ్ర విమర్శలు చేశారు. ఈవీఎంల ట్యాంపరింగ్ సాధ్యం కాదంటూ భారత చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుపట్టారు. ఈవీఎంల ట్యాంపరింగ్ కచ్చితంగా జరుగుతున్నదని థాకరే ఆరోపించారు. ట్యాంపరింగ్ జరగడంలేదని సీఈసీ ఏ ఆధారంతో చెబుతున్నారని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ఒక ఎక్స్‌పెరిమెంట్ చేయాలని.. ఈవీఎంలను, బ్యాలెట్ పేపర్లను పక్కపక్కన పెట్టి వాటిని ట్యాంపరింగ్ చేయవచ్చో లేదో గమనించాలని ఆదిత్య థాకరే సూచించారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా, వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహరించిన తీరు చూస్తే.. అది కాంప్రమైజ్డ్ కమిషన్ ఆఫ్ ఇండియాలా కనిపించిందని వ్యాఖ్యానించారు. ఇవాళ ఉదయం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఈవీఎంల గురించి మాట్లాడారు. ఈవీఎంల ట్యాంపరింగ్ జరుగుతున్నదన్న ప్రతిపక్షాల విమర్శలను ఆయన తోసిపుచ్చారు. ఈవీఎంల ట్యాంపరింగ్ సాధ్యంకాదని, ఈవీఎంల ట్యాంపరింగ్ చేయవచ్చునడానికి ఎలాంటి ఆధారాలు లేవని అన్నారు. ఈవీఎంలను అనుమానించాల్సిన అవసరం లేదని చెప్పారు.

# హమాలీ ల నూతన జీవో విడుదల చేయాలి

**– ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్**

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 07:** సివిల్ సప్లయ్ గోదాం హమాలీ కార్మికుల నూతన వేతన జీఓ ను వెంటనే విడుదల చేయాలని ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్ మంగళవారం అన్నారు. హమాలీ లు చేపట్టిన నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వేలాది మంది సివిల్ సప్లయ్ గోదాముల్లో పనిచేస్తున్న హమాలీ లకు చెల్లించాల్సిన క్వింటాలుకు 26 నుంచి 29 రూపాయలకు పెంచిన నూతన రేట్ల ఒప్పందం ప్రకారం జీఓ ను విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం చేయడం దారుణమన్నారు. హమాలీ కార్మికులు చేస్తున్న శ్రమను గుర్తించక పోవడమే కాకుండా హమాలీ కార్మికుల శ్రమను దోచుకోవడమేనని మండిపడ్డారు. ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్ గడ్డం నాగరాజు లు మాట్లాడుతూ హమాలీ కార్మికులు లేకుండా ఎగుమతి దిగుమతి జరగకుండా ఏ ఒక్క వస్తువు కదలదని మొత్తం అస్తవ్యస్తం అవుతుందని అన్నారు . వివిధ రంగాల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు నేటికీ సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయకపోవడం అన్యాయమని ఆవేదన ను వ్యక్తం



చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ పీవైఎల్ జిల్లా నాయకుడు ఇక్కిరి శ్రీనివాస్ హమాలీ కార్మికులు పల్లె శ్రీనివాస్ గజరాజు సంపత్ కుమార్ బర్మా ఉప్పలయ్య వగ్గు వెంకటేష్ పల్లె వెంకటయ్య గజం వెంకటేష్ దడిగ కృష్ణ కె యాకుబ్ బి చంద్రయ్య ఎన్ శ్రీశైలం ఏ కుమార్ బి సంపత్ సంతోష్ పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ మండల నూతన ఎస్సై ని సన్మానించిన బీసీ ఎస్సీ ఎస్టీ ఐక్య వేదిక నాయకులు



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 07:** మల్లాపూర్ మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై కోసన రాజు ని మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన బీసీ ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు బొల్లి పెల్లి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు బోడ రాజశేఖర్, దేవాదాయ చైర్మెన్ అంజి రాజ్ దండుగుల, మాజీ సర్పంచ్ సాయికుమార్, సభ్యులు ఉప్పులూటి నారయణ,నెరెళ్ల లక్ష్మీ నారయణ,గుజ్జెరి విజయ్, పాశం దిలీప్, గుగ్గిల్ల సంతోషం, పబ్బతి కిరణ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 07:** హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ వోడితెల ప్రణవ్ ఆదేశాల మేరకు కరీంనగర్ లో రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయబోతున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ కరీంనగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు .ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొల్లూరు కిరణ్,పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి,గంట కిరణ్ రెడ్డి, అఫ్సర్,విజేందర్, ఉమాపతి రావుతో కాంగ్రెస్, నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిప్పలపల్లి ఎల్లమ్మ చిత్ర పటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి జనవరి 07:** అడ్డ గూడూరు మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో అడ్డ గూడూరు మాజీ జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య తల్లి చిప్పలపల్లి పెద్ద ఎల్లమ్మ ఇటీవల మరణించారు . మంగళవారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి,మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్డ గూడూరు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, తలపాక మహేష్, గజ్జెల్లి రవి, తాళ్లపల్లి కృష్ణ, మందుల కిరణ్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే మేఘా రెడ్డి చేతుల మీదుగా లబ్ధి దారులకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం మండలం ప్రతినిధి జనవరి 07:** ఎమ్మెల్యే మేఘా రెడ్డి చేతుల మీదుగా వనపర్తి ప్రజా భవన్ లో శ్రీరంగాపూర్ మండల పరిధిలోని పలు గ్రామాలకు సంబంధించిన కల్యాణ లక్ష్మి,షాది ముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ తమ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని, అన్ని వర్గాల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వారు హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు,బీసీ సెల్ ప్రెసిడెంట్ రాజ గౌడ్,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురుమన్న మరియు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో 11 న జిల్లా స్థాయి ముగ్గుల పోటీలు



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 07 :** వనపర్తి జిల్లా సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో జనవరి 11 వ తేదీన శ్రీరంగాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలను నిర్వహించడం జరుగుతుందని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్ తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ తృతీయ నగదు బహుమతులను అందజేయడం జరుగుతుంది అని ఆసక్తి కలిగిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా వారు తెలిపారు.

## కాప్రా మండల పరిధిలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్**

**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 07:** కాప్రా మండల పరిధిలోని 75 మంది లబ్ధిదారులకు( 75 లక్షల రూపాయలు ) కాప్రా ఎమ్మార్వో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధి దారులకు గత ప్రభుత్వం ఇచ్చిన ఒక లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చారు . ఇచ్చిన హామీ ప్రకారం లబ్ధిదారులకు తులం బంగారం కూడా ఇస్తే పేదింటి ఆడ పిల్లలకు ఎంతో లాభం చేసినట్లు ఉంటుందని ఇక నైనా రాబోయే లబ్ధిదారులకు తులం బంగారం కూడా అందజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాప్రా మండల తహసిల్దార్ సుచరిత కార్పొరేటర్లు స్వర్ణ రాజు శివమణి, శ్రీదేవి యాదవ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ యాజమాన్య నిర్లక్ష్యమే డి ఫార్మ్ చదువుతున్న విద్యార్థి కొండెల్వాడి అవినాష్ మృతికి కారణం



**ఎబివిపి ఆధ్వర్యంలో ధర్నా**

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి జనవరి 7:** నర్సంపేట లోని జయ ముఖి కళాశాల ముందున్న ప్రైవేట్ హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం వల్ల విద్యుత్ షాక్ కు గురై జయ ముఖి కళాశాలకు చెందిన ఫార్మ్ డి చదువుతున్న నిర్మల్ జిల్లాకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థి కొండేల్వాడి అవినాష్ రెడ్డి మృతి చెందాడు. నర్సంపేట మార్చురీ ముందు ఎబివిపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎబివిపి వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ మాట్లడుతూ.. హాస్టల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల మరణించిన అవినాష్ రెడ్డి కుటుంబానికి సత్వరమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ హాస్టల్ యాజమాన్యంపై చట్టపరంగా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా హాస్టల్ నిర్వహిస్తున్న వార్డెన్ వివేక్ ను అరెస్టు చేసి హాస్టల్ ను సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి రాకం రాకేష్ శశి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ కుమార్ కు చిరు సన్మానం





**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 07:** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా కొల్లూరి కిరణ్ కుమార్ ఎన్నికయ్యారు . కిరణ్ ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నియామక పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ బాబు ఇటీవల అందించారు. నూతనంగా ఎన్నికైన కొల్లూరి కిరణ్ కు ,హుజురాబాద్ టౌన్ అధ్యక్షుడు మేకల తిరుపతికి ఈరోజు పెద్ద పాపయ్య పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లోమార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి చాంద్ పాషా, కొక్కుల రవిందర్,నరెడ్ల వినోద్ రెడ్డి,ఓదెలు,ఉడుత ప్రణయ్ పాల్గొన్నారు

## కూలీల తో వెళుతున్న తూఫాన్ వాహనం బోల్తా



**షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి జనవరి 07:** వరంగల్ జిల్లా ఖానా పురం మండలం చిలకమ్మ నగర్ సమీపంలోని కొత్తగూడ సరిహద్దు ప్రాంతంలో మంగళవారం తెల్లవారు జామున అదుపు తప్పి తూఫాన్ వాహనం బోల్తా పడింది. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో వాహనంలో 15 మంది ప్రయాణికులు మధ్య ప్రదేశ్ నుండి ఖమ్మం జిల్లా జులురుపాడులో మిర్చి ఏరేందుకు వలస వస్తున్నారు. డ్రైవర్ నిద్ర మత్తు కారణంగా ప్రమాదం జరిగిందని కూలీలు తెలిపారు.

**మానవత్వం చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్**

చిలకమ్మ నగర్ సమీపంలో తూఫాన్ వాహనం బోల్తా పడి అడవిలో ఆకలితో అలమటిస్తున్న వారికి ఆర్టీసీ డ్రైవర్ అల్పాహారం (టిఫిన్ )పెట్టి మానవత్వం చాటుకున్నారు. నర్సంపేట నుండి కొత్తగూడ వైపు వెళు_న్న బస్సు డ్రైవర్ ప్రమాదం జరిగిన తర్వాత అడవిలో కూర్చుని మంట కాగుతున్న మధ్యప్రదేశ్ కూలీలను చూసి రిటర్న్ లో వస్తు కొత్తగూడ లో 20 మందికి టిఫిన్లు తన సొంత ఖర్చులతో తీసుకుని వారికి అందించారు. ఆ డ్రైవర్ ఔన్నత్యానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి కార్యాలయం పై దాడిని ఖండిస్తున్నాం -బిజెపి ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 07:** హైదరాబాద్ నాంపల్లిలోని బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు పాల్పడిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్ అన్నారు. దాడి ఘటనను నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం వివేకానంద చౌక్ సమీపంలో మంగళవారం బిజెపి పట్టణ మండల కమిటీల ఆధ్వర్యంలో రాస్తా రోకో నిర్వహించిన అనంతరం సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో భౌతిక దాడులకు తావులేదని ఈ అరాచక ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని చెప్పారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్ పట్టణ ప్రధాన కార్యదర్శులు వడ్డే మాన్ నరేందర్ కళ్లెం రాజు గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు జాంగిర్ జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి బందెల సుభాష్ జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల శ్రీనివాస్ సీనియర్ నాయకులు కటకం నందం ఎలగందుల సురేష్ పట్టణ ఉపాధ్యక్షుడు అయిలి సందీప్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సుక్క రాజు సోషల్ మీడియా దాసు మహేష్ కటకం వెంకటేష్ సుంకరి సృజన్ ఎలగందుల వెంకటేష్ భోగ శ్రీనివాస్ బైరి మహేందర్ అంకం రాజు శంకర్ పరమణి స్వామి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముంబాయి లో భవనం పై నుండి పడి దుమాల యువకుడి దుర్మరణం

నిరుపేద కుటుంబం చెందిన రాజు

మృత దేహాన్ని తీసుకు వచ్చేందుకు ఆర్థిక సహాయం చేయాలని దాతలను వేడుకోలు



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి జనవరి 07:** ఎల్లారెడ్డి పేట మండలం దుమాల గ్రామానికి చెందిన ఖానా పురం రాజు జీవనోపాధి కొరకు గత 15 సంవత్సరాల క్రితం ముంబైకి వెళ్ళాడు అక్కడ భవన నిర్మాణ పనులు చేసే మేస్త్రీ పనులు చేస్తుండగా సోమవారం బిల్డింగ్ పై నుండి పడి మరణించినట్లు కుటుంబ సభ్యులు గ్రామస్థులు తెలిపారు. మృతునికి భార్య ఉష , కుమారుడు గణేష్ (15) కుమార్తె వున్నారు. మృతునికి భార్యతో ఇద్దరు పిల్లలతో పాటు గ్రామంలో ఉండడానికి ఒక రేకుల ఇల్లు మాత్రమే ఉన్నదనీ ఆ కుటుంబానికి ఎలాంటి ఆస్తులు లేక నిరుపేద కుటుంబానికి చెందిన రాజు మృత దేహాన్ని ముంబై నుండి దుమాల కు అంబులెన్స్ లో తీసుకు రావడానికి 50 వేల రూపాయల ఖర్చు అవుతున్నది అని అంత డబ్బులు ఆ కుటుంబ సభ్యుల వద్ద లేవని గ్రామస్థులు తెలిపారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఖానా పురం లక్ష్మణ్ మాదిగ స్వంత అన్న కుమారుడు అని అతని మృతి దేహాన్ని ముంబాయి నుండి తీసుకు రావడానికి డబ్బులు లేనందున దాతలు ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని, జిల్లా మాదిగ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, దాతలు ఆర్థిక సహాయం అందించి సహకరించాలని గ్రామస్థులు బంధువులు కోరారు. దాతలు ఎవరయినా ఈ సెల్ ఫోన్ నెంబర్ లు 9133682837,889729946 లకు పే ఫోన్, గూగుల్ పే చేయాలని కుటుంబ సభ్యులు గ్రామస్థులు కోరుతున్నారు.

## భద్రతా ప్రమాణాలను ముద్రించిన బ్యానర్ ను ఆవిష్కరించిన ఎస్సై రమాకాంత్




**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 07:** జాతీయ రహదారి భద్రత మహోత్సవాలలో భాగంగా సంజన డ్రైవింగ్ మోటార్ స్కూల్ నిర్వాహకులు కట్టెల బాబు రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించాలని ముద్రించిన బ్యానర్ ను ఎల్లారెడ్డి పేట ఎస్సై రమాకాంత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు కంచర్ల పరుశురాములు ,పర్యావరణ ప్రేమికుడు దుంపెన రమేష్, జర్నలిస్టు శ్రీరామోజు శేఖర్, కాంగ్రెస్ నాయకుడు సీనియర్ జర్నలిస్టు బండారి బాల్ రెడ్డి లు పాల్గొన్నారు.

## మేడిపల్లి మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్పు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి జనవరి 07:** మేడిపల్లి మండల కేంద్రంలో సుమారు 34 లక్షల 50 వేల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి చేకూరేలా సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పనులు వేగంగా దూసుకుపోతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి సింగిరెడ్డి నరేష్ రెడ్డి మరియు మేడిపల్లి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు అండగా

# మధుర చారిటబుల్ ట్రస్ట్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 07:** మల్కాజ్ గిరి పార్లమెంటు పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గ హబ్సీ గూడ డివిజన్ లో జిల్లా పరిషత్ హై స్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మధుర చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి లు హాజరైయ్యారు .హబ్సిగూడ డివిజన్ లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధుర చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషికం తో పాటు, ప్రధమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి లతో పాటు పరీక్షల ప్యాడ్ లను ప్లేట్లను తమ చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్టు ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని, పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోట్ పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు, అందజేశారు. అలాగే క్రీడా సామాగ్రి మరియు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రధమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, పరీక్ష ప్యాడ్ లను విద్యార్థులకు అందచేశారు. ఆర్థికంగా పై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు, విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగింది అని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్టు ది అని ఆయన తెలియజేశారు. రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ లలో గల ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ఖఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మధుర చారిటబుల్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు

## గొల్లపల్లి దొంగతనం కేసులో

# షేక్ ఖయ్యూం అనే వ్యక్తికి సంవత్సరం కఠిన కారాగార జైలు శిక్ష

రెండు వందల రూపాయల జరిమానా

సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి తీర్పు.

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి జనవరి 07:** దొంగతనం కేసులో వ్యక్తికి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రెండు వందల రూపాయల జరిమాన విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కే.సృజన తీర్పు వెల్లడించినట్లు ఎల్లారెడ్డి పేట సర్కిల్ ఇన్ స్పెక్టర్ బి.శ్రీనివాస్ తెలిపారు. సిఐ బి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం దొంగకు శిక్ష ,జరిమాన విధించిన సమాచారం ఇలా వుంది. ఎల్లారెడ్డి పేట మండలం గొల్లపల్లి లో నివసిస్తున్న పిల్లి రణధీర్ కుటుంబం గత ఏడాది అక్టోబరు 8 న మధ్యాహ్నం సమయంలో ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్ళారు అదే రోజు సాయంత్రం ఆరు గంటల సమయంలో వారి ఇంటి గేటు తాళం పగులగొట్టి వుండటం వారి ఇంటి ప్రక్కనే వున్న కొండ లత అనే మహిళ చూసి రణధీర్ కు ఫోన్ చేసి గేటు తాళం పగుల కొట్టి ఉందని తెలిపింది.

వెంటనే రణధీర్ భార్య అక్క కొండ వాణిలో కలిసి ఇంటికి వెళ్ళి చూడగా అతని ఇంటికి వేసిన తాళం పగలగొట్టి ఉండి వుంది. ఇంటి లోపలికి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉంది. అందులో తను దాచిన రెండు లక్షల రూపాయల నగదు, తన భార్యకు చెందిన ఒక జత అర తులం బంగారు చెవి కమ్మలు, కూతురు లక్ష్మీ క్రాంతి వి అర తులం బంగారు చెవి కమ్మలు పోయినట్లు గుర్తుతెలియని దొంగలు దొంగతనం చేసారని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన ఎస్సై రమాకాంత్ దర్యాప్తులో భాగంగా రణధీర్ ఇంట్లో దొంగతనం చేసిన మహారాష్ట్ర లోని పర్బని ప్రాంతానికి చెందిన ఎంఎం పహాడి కి చెందిన షేక్ ఖయ్యూం (21) గా గుర్తించి అతడిని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు

దొంగతనం కేసులో విచారణ అనంతరం విచారణ అధికారి అయిన ఎస్సై రమాకాంత్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశాడు. సి ఎం ఎస్ ఎస్. ఐ. రవీందర్ నాయుడు, కోర్టు కానిస్టేబుల్ శంకర్ ఆధ్వర్యంలో నేరస్తుడు ఖయ్యూం దొంగతనం తానే చేసినట్లు నేరం ఒప్పుకున్నందున న్యాయమూర్తి కే.సృజన నేరస్తుడు అయిన



షేక్ ఖయ్యూం అలియాస్ రఫిక్ బేగ్ కు ఒక సంవత్సరం కఠిన కారాగార జైలు శిక్ష తో పాటు రెండు వందల రూపాయల జరిమానా విధించారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

# సంవత్సరానికి ఇరువై వేల కోట్లు కేటాయించాలి






ఎమ్మార్వో కు వినతి పత్రం అందించిన కోరుట్ల నియోజకవర్గ బిజెపి ఓబీసీ మోర్చా

**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి జనవరి 07:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా ఆదేశాల మేరకు కోరుట్ల లో రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల కు ముందు కామారెడ్డి బహిరంగ సభలో ప్రకటించిన విధంగా స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చారు హామీని అమలు చేయాలని బిజెపి ఓబీసీ మోర్చా డిమాండ్ చేశారు,అలాగే ప్రతి సంవత్సరానికి 20,000 కోట్ల బడ్జెట్ బీసీలకు కేటాయిస్తామన్న హామీ సైతం అమలు కాలేదు గత సంవత్సరం 20 వేల కోట్లు ఈ సంవత్సరం 20 వేల కోట్ల రూపాయలు మొత్తం 40 వేల కోట్ల రూపాయలు ఈ బడ్జెట్ సమయంలో ప్రకటించాలని బిజెపి ఓబీసీ డిమాండ్ చేస్తుందని రెండు వాగ్దానాలు అమలు పరచకుంటే బిజెపి ఓబీసీ మోర్చా గ్రామ స్థాయి నుండి ఉద్యమం చేపట్టి బీసీ లకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఓబిసి మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు బీసీ డిక్లరేషన్ రిజర్వేషన్లు

కుల గణన బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా ఆరు నెలల లోపే బీసీల రిజర్వేషన్ల పెంపు, కొత్త స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు కులాల వారీగా 23 శాతం నుండి 50 శాతానికి పెంపు పంచాయతీలు మున్సిపాలిటీల్లో కొత్తగా 23973 మంది బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు ఉప వర్గీకరణ, ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్ మెయింటెనెన్స్ కాంట్రాక్టర్లు లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్, బీసీ సబ్ ప్లాన్ తగినన్ని నిధులు మంజూరు చేసేందుకు జరగబోయే మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే చట్టబద్ధమైన హెూదాతో మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు బీసీ సంక్షేమానికి ఏడాదికి రూపాయలు 20,000 కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు రూపాయలు కేటాయించాలని అదే విధంగా గంగ పుత్ర, గౌడ, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ ,రజక ,కుల వృత్తులను ప్రోత్సహించి సబ్సిడీ ద్వారా రుణాలను అందించి కనీస మౌలిక వసతులను సమకూర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

ఇట్టి కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ యాదగిరి బాబు, కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాసన్, కోరుట్ల మెట్ పల్లి, పట్టణ బిజెపి అధ్యక్షులు బింగి వెంకటేష్ ,బొడ్ల రమేష్, కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేణి మహేష్, సీనియర్ నాయకులు జక్కుల జగదీశ్వర్, పోతుగంటి శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్, గుడ్డేటి రాజేందర్, శెట్టి పల్లి ఓం ప్రకాష్, శ్యామ్, సురేష్, రాహుల్, యాద గౌడ్, పట్టణ ముఖ్య నాయకులు, బూత్ అధ్యక్షులు బిజెపి మరియు అన్ని మోర్చాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.డి అడవిలో ఆకలితో అలమటిస్తున్న వారికి ఆర్టీసీ డ్రైవర్ అల్పాహారం (టిఫిన్ )పెట్టి మానవత్వం చాటుకున్నారు. నర్సంపేట నుండి కొత్తగూడ వైపు వెళ్తున్న బస్సు డ్రైవర్ ప్రమాదం జరిగిన తర్వాత అడవిలో కూర్చుని మంట కాగుతున్న మధ్యప్రదేశ్ కూలీలను చూసి రిటర్న్ లో వస్తు కొత్తగూడ లో 20 మందికి టిఫిన్లు తన సొంత ఖర్చులతో తీసుకుని వారికి అందించారు. ఆ డ్రైవర్ ఔన్నత్యానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# జమ్మికుంట లో యూ టర్న్ లతో రోడ్డు ప్రమాదాలు


## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగ శ్రీకాంత్



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 07:** జమ్మికుంట పట్టణంలో యూటర్న్ ల వల్ల అనేక మార్లు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ సమస్య గురించి యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ హుజురాబాద్ ఆర్ అండ్ బి కార్యాలయంలో ఏఈఈ సాయి కృషి,కి వినతి పత్రం ఇచ్చి నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల సమస్య తీవ్రతను అధికారులకు వివరించారు. జమ్మికుంట నుండి హుజురాబాద్ రోడ్డుకు వెళ్లే దారిలో డివైడర్ కు సంబంధించి దగ్గర దగ్గరలో యూటర్న్ ఉండడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని అదే విధంగా ఫంక్షన్ హాల్స్, మిల్లులు, బార్, హెూటల్స్ లాంటివి రోడ్డు ను అనుకొని ఉన్నందున నిత్యం ఆ చోట రద్దిగా ఉంటుంది. అక్కడ డివైడర్ తొలగించి ఉండడం వల్ల ఎవరికి వీలుగా వాళ్ళు వాహనాలతో రోడ్డు క్రాస్ చేస్తున్నారు రోడ్డు ప్రమాద సంఘటనలు రోజు రోజుకు పెరుగుతున్నాయి ఈ ప్రమాదాల వల్ల కాలి నడకన వెళ్లే వారికి కూడా భద్రత లేదని అధికారులకు తెలుపగా వెంటనే స్పందించిన అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని సమస్య తీవ్రతను పర్యవేక్షించారు. ఇట్టి సమస్యపై యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితెల ప్రణవ్ బాబు,కు ఫోన్ కాల్ ద్వారా వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వారు కూడా సానుకూలంగా స్పందించి, ప్రభుత్వ పెద్దలు తో మాట్లాడి దానికి సంబంధించిన నిధులు వెంటనే మంజూరు చేయడానికి కృషి చేస్తానని చెప్పారు అధికారులు ఈ సమస్య పట్ల వెంటనే పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, కార్యదర్శి ఏబుషి అజయ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజ కొమురయ్య, పచ్చిమట్ల భాను, జావిద్, విజయ్, ప్రణయ్ తదితరులు ఉన్నారు.

# భరోసా ఉన్న మహిళగా ఉండండి..




## ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్ష మరియు అవగాహన శిబిరం కార్యక్రమాలను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 07:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గాగిల్లాపూర్ లోని గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రాన్యూల్స్ కంపెనీ మరియు ఏఐజీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్ష మరియు అవగాహన శిబిరాన్ని జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాలను ప్రారంభించిన పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంతటి చక్కటి కార్యక్రమం నిర్వహిస్తున్న గ్రాన్యూల్స్ మరియు ఏఐజీ హాస్పిటల్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. మొబైల్ ఉమెన్ క్యాన్సర్ స్క్రీన్ సెంటర్ ను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.. ఈ సేవలు విస్తరించాలని వారు ఆకాంక్షించారు. తనవంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు కుంటి అరుణ నాగరాజు, కొర్ర శంకర్ నాయక్, సుధాకర్ రెడ్డి, భరత్ కుమార్, డియంహెచ్వో డా.రఘునాథ్ స్వామి, గ్రాన్యూల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమా చిగురుపాటి, ఏఐజీ హాస్పిటల్ డా.ప్రజ్ఞా చిగురుపాటి, సీనియర్ నాయకులు మోర అశోక్, యువ నాయకులు విష్ణు యాదవ్, ఉపాధ్యాయులు రాజేష్ డాక్టర్లు, ఆశా వర్కర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ లక్ష్మి నరసింహ రావు





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి జనవరి 07 :** జగిత్యాల జిల్లా భీమారం మండలం కమ్మరి పేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త ఖాజా ఉద్దీన్ కు ఇటీవల చికిత్స జరిగి విశ్రాంతి తీసుకుంటున్న వారిని అలాగే అదే గ్రామానికి చెందిన కార్యకర్త భీన వేణి రెడ్డి మాతృ మూర్తి లక్ష్మక్క ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు .మండలానికి చెందిన టిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను కలసి నియోజకవర్గ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు వారి వెంట ఆదిరెడ్డి నరసయ్య చిన్న రాజ్యం గంగరాజం గంగన్న రామాంజనేయులు భూమయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ 9 వ వార్డు

## ఆర్ ఆర్ నగర్ లో అంతర్గత రోడ్లు లేక ఇబ్బందులు

**షణ్ముఖ వెలుగు కేతన పల్లి మున్సిపాలిటీ ప్రతినిధి జనవరి 07:** మంచిర్యాల జిల్లా కేతన పల్లి మున్సిపాలిటీ తిమ్మాపూర్ శివారులో గల ఆర్ ఆర్ నగర్ రోడ్డు నెంబర్ వన్ మరియు రెండు లో అంతర్గత రోడ్ల నిర్మాణంలో జాప్యం జరుగుతుంది. ఈ క్రమంలో కాలనీ వాసులు ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులను రాజకీయ నాయకులను సంప్రదించగా చేస్తాం చూస్తాం అని సమాధానాలు ఇస్తున్నారు. ఈ విషయంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఇంటి పన్నులు మున్సిపల్ అధికారులు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు కానీ కాలనీ నీ అభివృద్ధి చేసిన పాపాన పోలేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా రాజకీయ నాయకులు, మున్సిపల్ అధికారులు తిమ్మాపూర్ తొమ్మిదో వార్డు ఆర్



ఆర్ కాలనీ నీ పట్టించుకుని అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టాలని కాలనీ వాసులు వార్డు సభ్యులు ప్రజలు కోరుకుంటున్నారు.

## పరిసరాల పరిశుభ్రత

## మనందరి బాధ్యత: డిప్యూటీ మేయర్





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 07:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపాలిటీ కార్పొరేషన్ పరిధిలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ వజ్ర పుష్పక్ రోడ్ లో పారిశుధ్య నిర్వహణలో ప్రతి సోమవారం కూరగాయల మార్కెట్ నిర్వహణ వలన పేరుకు పోయిన వ్యర్థాలను పారిశుధ్య కార్మికులకు చెప్పి తొలగించారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని, మన చుట్టు ప్రక్కన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే నే మనం ఆరోగ్యంగా ఉంటామని,ఎప్పటికప్పుడు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేస్తూ, కార్పొరేషన్ పరిధిలో రోడ్లు,పరిసరాలు, వివిధ సముదాయాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ సూపర్వైజర్ లకు,సిబ్బందికి సూచించారు. అదే విధంగా స్థానిక ప్రజలు నెలకొన్న రోడ్ ప్యాచ్ వర్క్ పనులు వంటి పలు సమస్యలు వివరించగా వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్ రెడ్డి, అరుణ్, ఫీల్డ్ ఇంజినీర్ శివ, సూపర్వైజర్ లు దశరథ్, సురేఖ,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల మిల్క్ హౌస్ బెంగుళూరు అయ్యంగార్ బేకరి లలో ఆకస్మిక తనిఖీలు చేసిన మున్సిపల్ కమిషనర్






**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి జనవరి 07:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి కోరుట్ల పట్టణంలోని కోరుట్ల మిల్క్ హౌస్ బెంగళూరు అయ్యంగార్ బేకరీలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని గడువు అయిపోయిన తినుబండారాలు నిలువ ఉంచి అమ్మిన వారికి సుమారుగా 6000 రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్ స్పెక్టర్ బాలే అశోక్, జగదీష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు, పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తి స్థాయిలో నిషేధించాలని మరియు వారు అమ్మే తినుబండారాలను గడువు తేది లోపల విక్రయించాలని, దుకాణదారులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేని యెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు వాటిని సీజ్ చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు..

## కోరుట్ల పద్మశాలి సంఘం కు ఎంపీ నిధులు మంజూరు పత్రాలను అందజేసిన బిజెపి నాయకులు

**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి జనవరి 07:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని స్థానిక అర్బన్ కాలనిలో గల మార్కండేయ పద్మశాలి సంఘం భవనానికి మంగళవారం రోజున ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ మంజూరు చేసిన మూడు లక్షల యాభై వేలు (350000)నిధుల మంజూరు పత్రాన్ని, సంఘం సభ్యులకు కోరుట్ల బిజెపి నాయకులు స్థానిక మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులకు అందజేశారు .ఇట్టి నిధుల మంజూరు పై హర్షం వ్యక్తం చేస్తూ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి కార్యక్రమానికి కోరుట్ల బిజెపి పట్టణ అద్యక్షుడు బింగి వెంకటేష్ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ యాదగిరి బాబు, కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాసన్ బొడ్ల రమేష్, కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేణి మహేష్, సీనియర్ నాయకులు జక్కుల జగదీశ్వర్, పోతుగంటి శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్, గుద్దేటి రాజేందర్, శెట్టి పల్లి ఓం ప్రకాష్, శ్యామ్, సురేష్, రాహుల్, యాద గౌడ్, మరియు, పత్తి సురేష్,పట్టణ ముఖ్య నాయకులు, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## మహిళా సంఘాల్లో ఆర్థికంగా బలోపేతం అవుతున్న మహిళలు -మెప్మా పిడి వేణుమాధవ్




**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 07:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో మహిళా సంఘాల్లో ఆర్థికంగా బలోపేతం అవుతున్న మహిళలు ఏర్పాటు చేసుకున్న యూనిట్లను మెప్మా పిడి వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్, లు సందర్శించారు. మహిళలు నెలకొల్పిన యూనిట్లను పరిశీలించి, యూనిట్ల లావాదేవీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనే సదుద్దేశంతో మహిళలు వారు తీసుకున్న మహిళా సంఘాల రుణాల ద్వారా ఒక యూనిట్ ను ఏర్పాటు చేసుకొని, ఆ యూనిట్ నుండి ఆర్థికంగా ఎదగాలన్నారు. ముందుగా వీధి వ్యాపారులకు నిర్మించిన వెండింగ్ జోన్స్ ప్రదేశాలను సందర్శించారు. వీధి వ్యాపారుల క్యాంప్ ను పిడి వేణుమాధవ్ సందర్శించారు. వీధి వ్యాపారులు విధిగా లోన్ తీసుకొని కట్టుకోవాలని అన్నారు. వీధి వ్యాపారులు ఋణాలు తీసుకున్న మాదిరిగానే, ఇన్స్యూరెన్స్ కూడా విధిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఎడిఎంసి మానస, డి.ఈ.ఓ సతీష్, సి ఎల్ ఆర్ పి లు మంజుల, జ్యోతి, అర్పిలు విజయ, సరళ, అనూష, అభేద భాను, మాలతి, లత, షాహీన్ లతో పలువురు వీధి వ్యాపారులు, మహిళలు పాల్గొన్నారు

# మేడిపల్లి మండల నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్









**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి జనవరి 07:** మేడిపల్లి మండల నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరయ్యారు ప్రభుత్వ విప్ కు మార్కెట్ కమిటీ కార్యవర్గ సభ్యులు గజమాలతో ఘనస్వాగతం పలికారు కాంగ్రెస్ పార్టీలో చేరిన లింగంపేట మాజీ సర్పంచ్ వంగ వెంకటేష్, భీమారం, మేడిపల్లి, కట్లకుంట గ్రామాల నుంచి పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు

ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతున్నామని గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన రాష్ట్రంలో ఎలాంటి సంక్షేమ పథకాలు ఆపకుండా అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి రోజు 18 గంటలు కష్టపడి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ముందుకు పోతున్నామని గత ప్రభుత్వం గల్ఫ్ లో మరణించిన వారికి 5 లక్షలు ఇస్తానని మోసం చేసిందని ప్రజా ప్రభుత్వంలో గల్ఫ్ లో మరణించిన వారికి ఐదు లక్షల ఎక్స్ గ్రే షియా అందజేయడం తో పాటు వారికి ప్రత్యేక పాలసీ తేవడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే ఆడతల్లులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ,200 యూనిట్లకు ఉచిత విద్యుత్తు , ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని ఆనాడు రైతులకు ఉచిత కరెంట్ అందించి, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేయడం జరిగిందని రైతుల కొరకు దేశ చరిత్రలో ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని గుర్తు చేశారు .ఆనాడు మీకు ఇచ్చిన మాట ప్రకారం గెలిచిన సంవత్సరం లోపే మోత్కరావుపేట చందుర్తి రోడ్డు నిర్మాణానికి అనుమతులు తీసుకురావడం జరిగిందని త్వరలోనే మొదటి దశ పనులు ప్రారంభమవుతాయి అని అన్నారు . గత ప్రభుత్వం కనీసం అనుమతులు కూడా తెలేకపోయిందని విమర్శించారు. మేడిపల్లి మండల ప్రజల చిరకాల కోరిక జూనియర్ కళాశాల మంజూరు చేయించడం జరిగిందని మేడిపల్లి భీమారం కథలా పూర్ మండలాల ప్రజల వరద ప్రదాయిని సూరమ్మ చెరువు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ నియోజకవర్గం పరిధిలో 1000 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని తెలిపారు గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో మేడిపల్లి మండల మార్కెట్ కమిటీకి కూడా కేటాయించలేక పోయారని విమర్శించారు భీమారం మండల కేంద్రానికి నూతన సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగిందని ఇటీవల అయోధ్య పోరుమల్ల రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు . ఉమ్మడి మేడిపల్లి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి నా శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు .ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఇప్పటివరకు రాష్ట్రంలో 860 కోట్ల ముఖ్యమంత్రి సహాయాన్ని చేయడం జరిగింది అన్నారు .వేములవాడ నియోజకవర్గం పరిధిలో ఎల్ఓసిలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సుమారు 11 కోట్ల పైచిలుకు రూపాయలను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని తెలిపారు . గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లోనే మన ప్రాంతంలో వరద కాలువ తో పాటు, శ్రీరామ్ సాగర్, పోచంపాడు వంటి అనేక ప్రాజెక్టులు పూర్తి అయ్యాయని గుర్తు చేశారు .రైతులకు ఇప్పటివరకు 55 వేల కోట్ల మేర వివిధ రూపాలలో అందజేయడం జరిగిందని తెలిపారు .గత ప్రభుత్వం ఏటా రైతు బందు 10 వేలు ఇస్తే ప్రజా ప్రభుత్వం లో 12 వెలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు .గత ప్రభుత్వం చెల్లించినట్లుగా రాళ్లు రప్పలు, రోడ్లు రహదారులకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా వర్తించదని వ్యవసాయ యోగ్యం కాని భూములకు మైనింగ్, కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రహదారులు, నివాస, పారిశ్రామిక, వాణిజ్య అవసరాలకు ఉపయోగించే భూములకు రైతు భరోసా వర్తించదని తెలియజేశారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి ఈ జనవరి 26 నాటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రిపబ్లిక్ డే ఉత్సవాలను పురస్కరించుకుని అదే రోజు నుంచి రైతుల ఖాతాల్లో రైతు



భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమం చేపట్టిందని దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు కొత్త పథకం అమల్లోకి తెచ్చిందని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు నగదు ఆర్థిక సాయం పంపిణీ చేస్తుందని జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఘనంగా ప్రారంభం కానుంది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా రాష్ట్రంలో 15 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతారు అని అన్నారు.. భూమి లేని పేదలను ఆదుకోవాలని ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రక నిర్ణయం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మేడిపల్లి భీమారం మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి సింగిరెడ్డి నరేష్ రెడ్డి మాజీ ఎంపిపి మకిలి ఇజ్రాయిల్ మాజీ జడ్పిటిసి కుందారపు జలంధర్ మాజీ ఎంపిటిసి శంకర్ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరయ్యారు

## హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బతీస్తున్న ప్లాస్టిక్ ను నిషేధించండి



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 07:** హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బతీస్తున్న ప్లాస్టిక్ ను నిషేదించాలని ప్రముఖ పర్యావరణ వేత్త కోలా రవీందర్ ముదిరాజ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బ తీస్తున్న ప్లాస్టిక్ పరిశ్రమలు, విక్రయదారులు, జిహెచ్ఎంసి అధికారులు, నాణ్యత లేని కవర్లు తయారు చేసి మార్కెట్లో విడుదల చేస్తున్న పరిశ్రమలపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం మరియు మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వదిలేయడం వల్ల ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లు తో నిండిపోతున్నాయి. ప్లాస్టిక్ కవర్లు తో హైదరాబాద్ ను చూస్తే చాలా బాధాకరంగా మారింది. ఫంక్షన్ హాల్స్, హెూటల్స్, దేవస్థానాలకు నాణ్యత లేని కవర్లు ఇవ్వడం భవిష్యత్తులో మనం పర్యావరణాన్ని నాశనం చేసిన వారమవుతామని విచారం వ్యక్తం చేసారు. ఫంక్షన్ హాల్స్, హెూటల్స్, దేవస్థానాలకు నోటీసులు ఇచ్చి ప్లాస్టిక్ ఇస్తరాకులు ఇవ్వకుండా నోటీసులు ఇవ్వాలని కోరారు. త్వరలో జరగబోయే జాతరలో ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు పెడుతుంది. ప్రభుత్వం నీళ్లు, కరెంటు, వైద్యం, పోలీసులు జిహెచ్ఎంసి సిబ్బందిని పెట్టి లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టిన సందర్భంగా దేవస్థాన కమిటీలకు ప్లాస్టిక్ కవర్లు వాడకుండా నోటీసులు ఇచ్చి నిరోధించాలని కోలా రవిందర్ ముదిరాజ్ డిమాండ్ చేసారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకం



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 07:** జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఈ నెల జనవరి 26 వ తేది గణతంత్ర దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోతున్న రైతు భరోసా మరియు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ సందర్భంగా మంగళవారం రోజున గాంధీ చౌరస్తా లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంత్రులు పొన్నం ప్రభాకర్ మంత్రి శ్రీధర్ బాబు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియోజవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి , పాతకాల అనిల్, పంజాల అజయ్ గౌడ్ కౌన్సిలర్ కుతాడి రాజయ్య మార్కెట్ డైరెక్టర్లు సూర్య తాళ్లపల్లి శ్రీనివాస్ రాజేశ్వరరావు లింగంపల్లి లింగా రావు దొడ్డ సదానందం మొలుగురి రమేష్ పాతకాల సతీష్ అనిల్ మైస సురేష్, చందర్ ప్రవీణ్ శ్రీధర్ తిరుపతి తిరుపతి శీను కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ రోడ్లపై ఎలక్ట్రిక్ బస్సులు

**వరంగల్ :** వరంగల్ రోడ్లపై ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు పెట్టనున్నాయి. కాలుష్యంతో పాటు ఖర్చును తగ్గించేందుకు టీజీఎస్ ఆర్టీసీ ఈ ఎలక్ట్రిక్ బస్సులను తీసుకొస్తుంది. వరంగల్ రీజియన్‌కు మొత్తంగా 112 బస్సులను కేటాయించారు. అందులో ముందస్తుగా 75 వెహికిల్స్ వరంగల్‌కు చేరుకున్నాయి. వాటిని ప్రారంభించనున్నారు.వాస్తవానికి ఆదివారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. కానీ మంత్రుల బిజీ షెడ్యూల్ కారణంగా ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవాన్ని వాయిదా వేశారు. సోమవారం నిర్వహించే ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రులు హాజరవుతారా లేదా అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉందిఆర్టీసీ వరంగల్ రీజియన్ కు కేటాయించిన ఎలక్ట్రిక్ బస్సులను మొదటగా వరంగల్-2 డిపోకు కేటాయించారు. ఇక్కడ ఎలక్ట్రిక్ చార్జింగ్ పాయింట్లు, సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి అయ్యింది. ఇదిలాఉంటే టీజీఎస్‌ఆర్టీసీ వరంగల్ రీజియన్ కు 112 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించగా.. వాటిలో 19 సూపర్ లగ్జరీ, 18 డీలక్స్, 75 ఎక్స్ ప్రెస్ సర్వీసులు ఉన్నాయి.వరంగల్ రీజియన్ కు కేటాయించిన వాటిలో ఇప్పటివరకు 75 బస్సులు హనుమకొండలోని వరంగల్ 2 డిపోకు చేరుకున్నాయి. వీటిలో 19 సూపర్ లగ్జరీ, 16 డీలక్స్, 40 ఎక్స్ ప్రెస్ బస్సులు ఉన్నాయి. జేబీఎం సంస్థ నిర్వహణలో ఎలక్ట్రిక్ బస్సులు నడవనుండగా.. ఆ సంస్థ డ్రైవర్ల రిక్రూట్మెంట్ బాధ్యతను శ్రీ బాలజీ కన్సల్టెన్సీకి అప్పగించింది. దీంతో డ్రైవర్ల ఎంపిక ప్రక్రియను కొనసాగుతోంది. మొత్తం 112 బస్సులకు 260 మంది డ్రైవర్లు అవసరం కాగా.. ఇప్పటి వరకు 136 మందిని ఎంపిక చేశారు. మిగతా వారిని కూడా తొందర్లోనే నియమించి, ఎలక్ట్రిక్ బస్సులు నడిపించేందుకు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.వరంగల్ రీజియన్ కు కేటాయించిన 112 బస్సులకు మొత్తం 21 ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. వాటి పనులు వేగంగా కూడా నడుస్తున్నాయి. ఇప్పటికే ఆరు ఛార్జింగ్ పాయింట్లు అందుబాటులోకి రాగా.. వాటికి అవసరమై విద్యుత్ సరఫరా చేసేందుకు సబ్ స్టేషన్ నిర్మాణం కూడా పూర్తయ్యింది. ఇప్పుడున్న 6 పాయింట్ల ద్వారా 30 నుంచి 35 బస్సులు ఛార్జింగ్ చేసుకునే అవకాశం ఉంది. ఒక్క బస్సు ఛార్జింగ్ పూర్తి చేసుకోవడానికి గంటన్నర నుంచి రెండు గంటల సమయం పడుతుందని సిబ్బంది చెబుతున్నారు. ఒక పిన్ తో ఛార్జింగ్ చేస్తే 2 గంటలు, రెండు పిన్ లతో ఛార్జింగ్ చేస్తే గంట సమయం పట్టే అవకాశం ఉందని చెబుతున్నారు. మిగతా 15 ఛార్జింగ్ పాయింట్ల నిర్మాణం కూడా కొనసాగుతోందని ఆఫీసర్లు చెబుతున్నారు.వరంగల్ రీజియన్ కు ముందుగా 86 అలాట్ చేయగా.. ఇటీవల మరో 26 బస్సులు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో వరంగల్ రీజియన్ కు కేటాయించిన సంఖ్య 112కు చేరింది. వాస్తవానికి వరంగల్ రీజియన్ లో ఇటీవల కాలం చెల్లిన బస్సులను తొలగించడం, మహాలక్ష్మి పథకం ఎఫెక్ట్, రూరల్ గ్రామాలకు బస్సు సర్వీసుల పునరుద్ధరణ వల్ల బస్సుల కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం 112 ఈవీ బస్సులను కేటాయించడంతో కొంతమేర కొరత తీరే అవకాశం కనిపిస్తోంది.ముందుగా 75 బస్సులను ప్రారంభించేందుకు హనుమకొండలోని కుడా గ్రౌండ్ (హయగ్రీవాచారి గ్రౌండ్)ను సిద్ధం చేశారు. ఈ మేరకు ఆదివారం వీటిని ప్రారంభించాల్సి ఉండగా.. మంత్రుల షెడ్యూల్ ఖాళీ లేని కారణంగా ఈ కార్యక్రమాన్ని సోమవారానికి వాయిదా వేశారు. మొదట డిసెంబర్ 18న మంత్రి పొన్నం చేతుల మీదుగా వీటిని ప్రారంభించేందుకు సన్నాహాలు చేయగా.. ఆ కార్యక్రమం వివిధ కారణాల వల్ల రద్దయ్యింది.ఆ తరువాత డిసెంబర్ 26 న ప్రారంభించాలని చూసినా కలిసి రాలేదు. ఇప్పుడు జనవరి 5న కూడా ఓపెనింగ్ కు అనుకూలంగా పరిస్థితులు లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో సోమవారానికి వాయిదా వేశారు.

# రిజర్వేషన్లు మారితే ఏంటీ...

మరో 9 రోజుల్లో మున్సిపాలిటీ పాలక వర్గం పదవి కాలం ముగియనుండడంతో వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార, ప్రతి పక్ష పార్టీలు దృష్టి పెట్టాయి. గత ఏడాది క్రితం సర్పంచ్‌ల పదవి కాలం ముగియడం తో గ్రామాల్లో ప్రత్యేక పాలనను ప్రభుత్వం కొనసాగిస్తుంది. దీంతో పాటు మండలం వ్యవస్థ ఎంపిటిసి, జెడ్పిటిసి పదవి కాలం ముగిసినప్పటికీ ఎన్నికలను నిర్వహించ డంలో ప్రభుత్వం వెనుక అడుగు వేస్తుంది.దీంతో పాటు మరో 9 రోజుల్లో మున్సిపా లిటీ పాలకవర్గం పదవి కాలం ముగియ నున్న నేపథ్యంలో మున్సిపాలిటీలో సైతం ప్రత్యేక పాలన దిశగా ప్రభుత్వం అడుగులు వేయనుంది. ఈ నేపథ్యంలో ఒక పక్కన సం క్రాతి పండుగకు ఇందిరమ్మ రైతు భరోసా పేరుతో రైతులకు పెట్టుబడి సహాయం, నిరు పేదలకు నూతన రేషన్ కార్డు ల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియను సైతం వేగవంతం చేస్తూ వాటిని ప్రజలోకి తీసు కుని వెల్లి అనుకూలత పెంచుకోవాలన్న ల క్ష్యంతో గ్రామీణ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసేందుకు ప్రణాళిక రచిస్తోంది.కానీ కాంగ్రెస్ పార్టీలో నేతల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గు మనే స్థాయిలో వర్గ పోరు నడుస్తుంది. వనపర్తిలో స్థానిక ఎమ్మెల్యే మే ఘారెడ్డి రాకను శాసనసభ ఎన్నికల ముందు నుండి వ్యతిరేకించిన ప్రస్తుత రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి వర్గం, గద్వాలలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పార్టీ మార్పు వ్యవహారాని వ్యతిరేకి స్తున్న మాజీ జెడ్పి చైర్ పర్సన్ సరిత వర్గం ల మధ్య త్రీవ స్థాయిలో వర్గ పోరు నడు స్తుంది.దీంతో పాటు అలంపూర్ నియోజ కవర్గంలో ఎంఎల్‌సి చల్లా వెంకట్రాంరెడ్డి, ఎమ్మెల్యే విజేయుడు రాకను ఏఐసిసి కార్య దర్శి సంపత్ కుమార్ సైతం వారి రాకను వ్యతిరేకించగా ప్రస్తుతం వారు బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్న పరిస్థితి. కానీ రెండు వర్గాలలో మాత్రం పార్టీలో పరో క్షంగా కలిసి నట్లుగానే చర్చ నడుతోంది. ఈ నేపథ్యంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వర్గ పోరును నిలువరించేందుకు పార్టీ తీసుకునే నిర్ణయాల పైనే ఆసక్తి నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో చిన్న జిల్లాల ఏర్పాటు చేయడంతో మేజర్ గ్రామ పంచా యతీలను విలీన గ్రామాలను మున్సిపాలి టీలుగా మార్చగా ఒక పర్యాయం మున్సిపా లిటీ ఎన్నికలు సైతం జరిగాయి. రాష్ట్రంలో కులగణన కార్యక్రమం సైతం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించడం జరిగింది. దీంతో మున్సిపాలిటీ పరిధిలో ఆయా వార్డులో కు ల గణన ప్రకారంగా రిజర్వేషన్లు సైతం మారె అవకాశాలు ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది రిజర్వేషన్లు మారితే ప్రస్తుత ఉన్న వార్డులు కాకుండా ఇతర వార్డుల నుండి ఫోటి చేయాలా ఒక వేళ ఫోటి చేసిన గెలుపు దక్కుతుందా లేక మహిళల రిజర్వేషన్ అయితే తమ కుటుం బంలోని మహిళలను ఫోటీలో నిలబెట్టాలా అనే సమాధానాలు లేని పలు ప్రశ్నలుగా నాయకుల ఊహాలో మెదులుతున్నాయి. జిల్లాలో తమ పార్టీలు బలంగా ఉండా లంటే మున్సిపాలిటీలు కీలక పాత్రను పోషి స్థాయి. స్థానిక సంస్థలో తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలకు, పాలన పట్ల ప్రజలు అందరు హస్తం వైపు ఉన్నారని కాంగ్రెస్ నాయకులు ధీమాను వ్యక్తం చేస్తు న్నప్పటికి సంవత్సర కాలం నుండి ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని ప్రజలంతా తిరిగి బిఆర్ఎస్ వైపు చూస్తు న్నారని స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపాలిటీ ఎన్నికల్లో తమ పార్టీ జెండా ఎగురవేస్తామని కాంగ్రెస్, బిఆర్ఎస్ అగ్ర నాయకులు ధీమాలను వ్యక్తం చేస్తున్నారు. అందుకు సంబందించి మున్సిపాలిటీ పాలక వర్గం ముంగిపు కాకముందే గ్రౌండ్ స్థాయి లో తమ తమ ఎత్తుగడలో బిజీగా ఉన్నారు గడిచిన 10 ఏండ్ల తరువాత తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చింది. దీంతో ప్రతిపక్ష పార్టీలు అయిన బి ఆర్ ఎస్, బిజెపి పార్టీల నుండి కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలోకి చేరడంతో పాటు వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో అప్పటికే ఉన్న బి ఆర్ఎస్ పార్టీలకు చెందిన చైర్మన్, వైస్ చైర్మ న్‌ల అవిశ్వాస తీర్మానం పెట్టి ఆ స్థానంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ పై జెండాను ఎగురవేసింది.గతంలో జరిగిన మున్సిపా లిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ చేతిలో ఓడిపోయి నాయకులుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండగా ప్రభుత్వం మారిన వెంటనే చాలా మంది కౌన్సిలర్లు బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రె స్ లోకి చేరారు ఇప్పటి వరకు బాగానే ఉన్న అసలు సమస్య ప్రారంభం అయింది.గతంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు, ఎదుగు తున్న నాయ కులు, బిఆర్ఎస్ నుండి వచ్చిన కౌన్సిలర్లు నాయకులు పెరగడంతో తమకే టికెట్ వస్తుందని ఇప్పటికే ఆయా వార్డులో చెప్పు కుంటూ చావులు, అనారోగ్యాలు పాలు అయిన వారిని పరామర్శలు సైతం చేస్తు ఉన్నంతలో ఆర్థిక సహాయాలు చేస్తూ మరొ క వైపు యువత తమ వైపు ఉండేలా ఇప్పటి నుండే వారిని మచ్చిక చేసుకుంటున్నారు . దీంతో ప్రతిపక్ష పార్టీల కంటే కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య మరింత పెరుగుతోంది.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com